## జాతీయ, రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

- కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి మహాసభలు దోహదం
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ
- ప్రచార గోడ ప్రతులను ఆవిష్కరించిన ఏఐటియుసి నేతలు

3

keratam.in

www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 25 నవంబర్ 2022 పేజీలు 08

## జనవరి 15 నాటికి డబుల్ ఇండ్ల

# ఎంపిక పూర్తి చేయాలి

- పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వంద శాతం సబ్సిడీతో పంపిణీ
- 2.91 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రాజెక్టు నిర్మాణం
- ఇండ్ల పంపిణీ క్షేత్రస్థాయిలో సమాంతరంగా జరగాలి
- మౌళిక వసతుల కల్పనకు రూ.205 కోట్లు మంజూరు
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్



**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

2023 జనవరి 15 నాటికి డబుల్ ఇండ్ల ఎంపిక పూర్తి చేయాలని, పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తోందని, 2.91 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీఎం కేసీఆర్ ప్రాజెక్టు నిర్మాణం చేశారని, ఇండ్ల పంపిణీ క్షేత్రస్థాయిలో సమాంతరంగా జరగాలని, మౌళిక వసతుల కల్పనకు రూ.205 కోట్లు మంజూరు చేసినట్టు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పురోగతి, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 18 వేల 328 కోట్ల వ్యయంతో 2.91 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి, పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వంద శాతం సబ్సిడీతో పంపిణి చేసేలా సీఎం కేసీఆర్ ప్రాజెక్టును రుపోందించారని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధి మినహాయించి రాష్ట్ర వ్యాప్తంగా 62 వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తయ్యాయని, 40 వేల ఇండ్లు నిర్మాణం తుది దశలో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి 26 వేల ఇండ్లను అందజేసామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్‌లు వారి పరిధిలో నిర్మాణం పూర్తయిన, తుది దశలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించిన గ్రామం, పట్టణ పరిధిలో అధిక సంఖ్యలో అర్హులైన లబ్దిదారులకు ఉన్న నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని, మిగిలిన అర్హులు వివరాలతో వెయిటింగ్ లిస్టు జాబితా తయారు చేయాలని మంత్రి సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పూర్తయిన ఇండ్ల పంపిణీ క్షేత్రస్థాయిలో సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ పూర్తయిన లబ్ధిదారుల వివరాలు ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 కాలనీలో 18 వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు మంత్రి సూచించారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లకు త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్ వంటి మౌళిక వసతుల కల్పనకు రూ.205 కోట్లు మంజూరు చేశామని, నిధులను వినియోగించుకుంటూ మౌళిక వసతుల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 18 వేల కోట్ల ప్రాజెక్టులో భాగంగా ఇప్పటి వరకు 11,990 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించామని, నిధులకు ఎలాంటి కోరత లేదని, రాష్ట్ర వ్యాప్తంగా తుది నిర్మాణంలో ఉన్న 40 వేల రెండు పడక గధుల ఇండ్లు వేగవంతంగా పూర్తి జరిగేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగం పెంచాలని, ప్రతి మాసం పురోగతి పై రివ్యూ నిర్వహిస్తామని , జనవరి 15 నాటికి నిర్మాణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని సీఎస్ సూచించారు.

జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేదీ నిర్ణయించుకొని పంపిణి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పురోగతిపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు మంజూరు చేసిన ఇండ్ల సంఖ్య, టెండర్ పూర్తి అయినవి, నిర్మాణం ప్రారంభమైన ఇండ్లు, వివిధ దశలలో ఉన్న నిర్మాణ ఇండ్ల వివరాలు, అధికారుల ఎంపిక సంపూర్ణ అంశాలను పరిగణలోకి తీసుకొని నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పోడు సర్వే ప్రక్రియ, గ్రామ సభలు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. జీఓ 58, 59,ల్ 76 ప్రకారం ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ విచారణ ప్రక్రియను కూడా సత్వరమే పూర్తి చేస్తామని చెప్పారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ కు క్రీడా ప్రాంగనాలు ఏర్పాటుప్రక్రియను ప్రత్యేక అంశంగా చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు.






## ఎఫ్ఆర్‌వోకు నివాళ్లర్పించిన కలెక్టర్

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**



విధుల నిర్వహణలో మంగళవారం గుత్తి కోయల చేతిలో హత్యకు గురైన రేంజర్ శ్రీనివాస రావుకు గురువారం కలెక్టరేట్ సమావేశపు హాలులో సంతాపసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ మధు సూదన్ రాజు, డిఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, గిరిజన ఇంజినీరింగ్ విభాగం ఈఈ తానాజి, కార్యాలయ సిబ్బంది తదితరులు శ్రీనివాసరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు ప్రాధాన్యతను, అడవుల పరిరక్షణలో అతని సేవలు ఎంతో అమూల్యమైనవని చెప్పారు. అడవులు పరిరక్షణలో అతని సేవలను కలెక్టర్ మననం చేసుకున్నారు. విధుల నిర్వహణలో శ్రీనివాసరావు ఎంతో ఆదర్శంగా ఉండే వారని చెప్పారు.



## రేపు దిశ కమిటీ సమావేశం

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష**

**టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు**

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**



దిశ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 26వ తేదీన జరుగుతుందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీలు నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పధకాలు - జిల్లా అభివృద్ధి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షించి, భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని నామ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు సకాలంలో హాజరుకావాలని ఎంపీ నామ కోరారు.

# గంటాడి కృష్ణ రాష్ట్రానికే గర్వకారణం!

- కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- మెలోడీ మాస్టర్ గంటాడి కృష్ణని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే వనమా



**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ, ప్రముఖ సినీ సంగీత దర్శకులు, మెలోడీ మాస్టర్ ఘంటాడి కృష్ణ తాను నూతనంగా సంగీత దర్శకులుగా పనిచేసిన మ్యూజికల్ హిట్ లెహరాయి చిత్రం డిసెంబర్ 9న విడుదలవుతున్న సందర్భంగా ఆ చిత్ర ప్రమోషన్‌లో భాగంగా గురువారం భద్రాచలంలో ఒక ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై వస్తూ దారిలో సాయంత్రం ఐదు గంటలకు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో అభ్యుదయ కళాసేవ సమితి అధ్యక్షులు, కవి, సినీ గీత రచయిత, గాయకులు, సమాజసేవకులు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసి తన నూతన చిత్రాల వివరాలను వనమాకు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం సింగరేణి కుటుంబం నుండి ఎన్నో ఉడుదుడు కులతో ఎన్నో కష్టనష్టాలకోర్చి సంగీతం పట్ల గల మమకారంతో సినీ పరిశ్రమలో ప్రవేశించి అంకితభావంతో అకుంఠిత దీక్షతో కటోర పరిశ్రమతో దాదాపు 75 సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి సంపంగి, 16, జానకి వెడ్స్ శ్రీరాం, శ్రీరామచంద్రులు, వైఫ్ లాంటి ఎన్నో చిత్రాలకు సంగీతాన్ని అందించి మెలోడీ మాస్టర్‌గా సినీ దిగ్గజాలచే ప్రశంసలు పొంది మధ్యలో కొంత గ్యాప్ వచ్చిన తిరిగి అద్భుతమైన కం బ్యాక్‌లో చిత్రాలను చేస్తున్న గంటాడి కృష్ణ తనకు ఎన్నికలలో కూడా ఎన్నోసార్లు ఎన్నికల ఆల్బమ్స్‌ను తయారుచేసి శభాష్ అనిపించుకున్నారని, వారు మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కే కాకుండా మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఉద్ఘాటించారు. అనంతరం గంటాడి కృష్ణను శాసన సభ్యులు వనమా పూలమాలలు శాలు వాలతో ఘనంగా సత్కరించి అభినందిం చారు. ఈ సందర్భంగా గంటాడి కృష్ణ తన నూతన చిత్రం లహరాయి డిసెంబర్ 9న విడుదలవుతున్న సందర్భంగా త్వరలో కొత్తగూ డెంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అపర బాలు అల్లి శంకర్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, సినీ గాయకులు కలవల రామదాసు, చిరంజీవి సేవ సమితి రాష్ట్ర కార్యదర్శి బి విల్సన్ బాబు, సామాజిక సేవకులు చిప్పా రాంప్రసాద్, గంటాడి రమణ, గౌరీ శంకర్, నరేందర్ పాల్గొన్నారు.








## ముగిసిన మెడికల్ క్యాంపు

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

పీవీకే5గనిలో గత వారం రోజులుగా మెయిన్ హాస్పిటల్ డాక్టర్స్, మెడికల్ సిబ్బందితో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ముగింపు కార్యక్రమంగని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. మెడికల్ క్యాంపును టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ గురువారం సందర్శించడం జరిగినది. కార్మికులతో మాట్లాడుతూ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని డాక్టర్లు చెప్పిన విధంగా ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా తమకు, తమ సంస్థకు మంచి జరుగుతుందని కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుంధతి కార్మికులకు గుండె జబ్బులు, షుగర్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగినది. అదేవిదంగా ఊభాకాయం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, కనకారావు, గడప రాజయ్య, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ ఏజిఎంను కలిసిన ఎండి.రజాక్

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా సివిల్ ఏ.జి.ఎం సూర్యనారాయణను పలు సమస్యలపై టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ గురువారం కలిశారు. సత్తుపల్లి ఉద్యోగులు నివసిస్తున్న కాలనీ సమస్యలపై వారితో చర్చించారు. సత్తుపల్లి ఎం.సీ క్వార్టర్స్ కాలనీలో ఉన్న డ్రైనేజీలు అన్ని ఒక సెప్టిక్ ట్యాంక్‌లో స్టోరేజ్ అవ్వడం వల్ల అది నిండి ట్యాంక్ నుండి దుర్వాసన వస్తున్ననందున ఎంసీ క్వార్టర్స్‌లలో నివసిస్తున్న కుటుంబ సభ్యులు, పక్కనే ఉన్న రైతులు దుర్వాసనతో ఇబ్బంది పడుతు న్నారని, కావున "ఎస్టిపి" డ్రైనేజ్ వాటర్ ఫిల్టర్ చేసే యంత్రం ఏర్పాటు చేయాలని, అలాగే బోర్ వాటర్ తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నందున "ఫిల్టర్ బెడ్" త్వరలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కాలనీ వాసులకు సరిపోయే వాటర్ సప్లై చేయాలని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి అతి తొందరగా సమస్యలను పరిష్కరిస్తా మని తెలియజేశారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని వాసవి నగర్ గిరిజన భవన్ నందు శుక్రవారం ఉదయం 9 గంటలకు పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ వైస్ చైర్మన్ లు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వార్డ్ నెంబర్ లు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరడం జరిగింది.

# జాతీయ, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి మహాసభలు దోహదం
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ
- ప్రచార గోడ ప్రతులను ఆవిష్కరించిన ఏఐటియుసి నేతలు



**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టి బలమైన కార్మికోద్యమ నిర్మాణంకోసం మహాసభలు దోహదపడనున్నాయని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ తెలిపారు. స్థానిక శేషగిరిభవన్లో ఏఐటియుసి రాష్ట్ర మహాసభలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభల ప్రచార గోడప్రతులను గురువారం నేతల బృందం ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు యాదగిరి గుట్టలో జరుగుతున్నాయని, మహాసభల ముగింపు రోజు 29న కార్మికులతో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లా నుంచి 55 మంది కార్మిక నాయకులు ఈ మహాసభకు ప్రతినిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఏఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలు ఏపీలోని రాజమండ్రిలో 26 నుంచి మూడు రోజులపాటు జరుగుతున్నాయని, ఈ జాతీయ మహాసభకు జిల్లా నుంచి ఏడుగురు ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలో కేంద్రం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు, కార్మిక చట్టాల సవరణ వంటి ప్రధాన అంశాలపై చర్చించి తీర్మాణించడం ద్వారా దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఏఐటి యుసి రాష్ట్ర మహాసభలతోపాటు, భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభల సందర్భంగా జరిగే ప్రదర్శనకు కార్మికవర్గం వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్, వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, వి.మల్లి కార్జున్, బండి నాగేశ్వర్రావు, వాసిరెడ్డి మురళి, పోగుల కోటేశ్వర్రావు, గెద్దాడు నగేష్, తాటి కాయల చంద్రమౌలి, చెక్క కోటేశ్వర్రావు, గుంటి మల్లేష్, చాకిరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.






## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని జి.కె.ఓ.సి. గని నందు ట్రాఫిక్ పోలీస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆద్వైర్యములో ట్రాఫిక్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సంతోష్ మిశ్రా, ఒడిస్సా, వీరు సోషల్ ఆక్టివిస్ట్, సౌత్ ఏషియాలో సైకిల్ పై ప్రయాణం చేస్తూ ప్రమాద రహిత దేశాన్ని చూడాలనే లక్ష్యంతో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ట్రాఫిక్ పి.ఎస్. ఎస్.ఐ. ఏ.రాజేంద్ర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం.రమేశ్, ఎస్.ఓ.ఎం. జి.కె.ఒ.సి. ఏ.కరుణా కర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వీరు మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రమాద రహిత దేశముగా తీర్చిదిద్దాలని తెలిపారు. దీనికి గాను ప్రతి ఒక్కరూ తమ ఆలోచన విధానమును, క్రమ శిక్షణను, తోటి వాహన చోదకులపట్ల మర్యాద కలిగి ఉంటే ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం 18 నుండి 35 సంవత్సరముల వయసు వారే ప్రమాదాల బారిన పడుతున్నారని తెలియజేసినారు. అలాగే లైసెన్స్ లేనిదే పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చెప్పారు. ఈ కార్యక్రమములో జి.కె.ఓ.సి. పి.ఓ. ఎం.రమేశ్, జి.కె.ఓ.సి. ఎస్.ఓ.ఎం. ఏ.కరుణాకర్ రావు, కొత్తగూడెం ట్రాఫిక్ పి.ఎస్. ఎస్.ఐ. ఏ.రాజేంద్ర, సోషల్ ఆక్టివిస్ట్ సంతోష్ మిశ్రా, జి.కె.ఓ.సి. ఎస్.ఓ. ఎస్.ఎస్.ఆర్. మురళి, సీనియర్ పి.ఓ. జి.కె.ఓ.సి. ఎం.శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## రైతుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండల కేంద్రంలో సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాలతో కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు నాయకత్వంలో చుంచుపల్లిమండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పోడు భూములు,ధాన్యం కొనుగోలు, ధరణి, రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా సంబంధిత అంశాలు పరిష్కరించాలని మండల తాహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ జేబీ శౌరి, అల్లాడి నరసింహారావు, బిక్షపతి, దుర్గ, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, షను, సాయి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ఆర్వో శ్రీనివాసరావుది ప్రభుత్వ హత్యే

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

గొత్తి కోయల దాడిలో ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యకు గురికావడం దారుణమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూముల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం కావడం వల్లే అటవీ అధికారులు,గిరిజనుల మద్య నిత్యం చిచ్చు రేగుతోందని,ప్రభుత్వం చేతగానితనంతో నిజాయితీ పరుడైన ఒక అధికారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని."ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే"దీనికి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలని,2018





ఎన్నికల ముందు గిరిజనుల ఓట్ల కోసం పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామంటూ ఇచ్చిన హామీని ఆ తర్వాత అటకెక్కించారని మండిపడ్డారు.పోడు సమస్య పరిష్కారానికి మంత్రి సత్యవతిరాథోడ్ చైర్ పర్సన్ గా కమిటీని ఏర్పాటు చేసి 14 నెలలు గడిచిన ఇంతవరకు అతీగతీ లేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం పోడు భూముల అంశంపై గడిచిన 8 ఏళ్లుగా చూపిస్తున్న నిర్లక్ష్యం సరైంది కాదన్నారు.విధులు నిర్వహిస్తున్న అటవీ అధికారులకు భద్రత కల్పించి వారి డిమాండ్లనూ పరిగణనలోకి తీసుకోవాలన్నారు. యుద్ధ ప్రతిపాతిపదికన పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేయాలని,లేని పక్షంలో బీఎస్పీ తరుపున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి,చేనిగారపు నిరంజన్ కుమార్,ఆకుతోట పవన్ కళ్యాణ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండ.. కాంగ్రెస్ జెండా..

- ఎన్నికల హామీలను నెరవేర్చేది ఎన్నడూ..?
- సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడతాం
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- సుజాతనగర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలతో కలిసి ఆందోళన



**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

రైతన్నలకు అండగా నిలిచేది కాంగ్రెస్ జెండా అని, ఎన్నికల హామీలను నెరవేర్చేది ఎన్నడూ..? అని, సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడతామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం,సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వాటికి పరిష్కారం కోసం పోరాటం చేయాలని రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సుజాతనగర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని మండిపడ్డారు. ఎవరి లబ్ది కొరకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌కు రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ధరణి పోర్టల్ తెచ్చి పేదల భూములు దొరల పాలు చేశారని తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ధరణి పోర్టల్ రైతులకు శాపంగా మారిందని ఆరోపించారు. దీనివల్ల బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. బ్యాంకులో ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలను ఎత్తివేయాలన్నారు. కౌలు రైతులకు రుణాలు ,సబ్సిడీ విత్తనాలతో పాటుగా ప్రభుత్వం అందించే ఎరువులు, పురుగు మందులను తక్కువ ధరలకు ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీలోని పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 2006లో అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులకు పట్టా హక్కులు కల్పించాలని అన్నారు. రైతుల దరఖాస్తులు తీసుకొని ఇప్పటివరకు పోడు సాగుదారులు సమస్యలు పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. అడవుల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజన పేదలు ప్రభుత్వం నుంచి హక్కుపత్రాలు రాకపోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలను ఫారెస్ట్ అధికారులు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అక్రమ కేసులు పెట్టడంతో ఫారెస్ట్ అధికారులకు పోడు సాగుదారులకు మధ్య గొడవలు పెరుగుతున్నాయని, ఈ గొడవల వల్లే ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు బలయ్యారని ఫారెస్ట్ అధికారి మృతికి పూర్తి భాద్యత కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మాత్రమే అన్నారు. ఇకనైనా త్వరితగతిన పోడు భూముల సమస్యకు తెర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మడిపల్లి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైడా ప్రసాద్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి . కరీమ్ పాషా, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లో శెట్టి నాగార్జున, ఓబీసీ జిల్లా కో కన్వీనర్ కట్టబోయిన శివ, మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్కే అజ్జు, ఉపాధ్యక్షులు ఎస్కే సైపుద్దీన్,మాలోత్ మోహన్, వజ్జా శ్రీనివాస్, నర్సింగ్ బిక్షం, రెడ్డబోయిన వెంకన్న, నర్సింగ్ ఉప్పలయ్య, తెల్లబోయిన. వెంకటేష్, తెల్లబోయిన కోటేష్, తెల్లబోయిన కవీణ్, తెల్లబోయిన గోపి, కూనపూరి.భూషణం, నాగరాజు, గరిక జయరాజు, చిమట వెంకటేశ్వర్లు, మొగిలి నాగయ్య, కాకెల్లి సుదర్శన్, గోరంట్ల జ్ఞానయ్య, నల్లబెల్లి దేవరాజు, నల్లబెల్లి జార్జి, భూక్య రాజేష్ రాథోడ్, గుగులోతు సాయిరాం నాయక్, మూడు హరిబాబు చౌహాన్, భూక్య మహేందర్, గూగు ల్లోతు శివ, ఇస్లావత్ హరి, బానోతు లక్ష్మణ్, నువ్వ నావత్ సంతోష్, భూక్య మాన్సింగ్, యువజన కాంగ్రెస్ నాయకులు మురిపేటి గణేష్, తేజవత్ సాయి, పెరుగు వీర బాబు, ఉప్పన పల్లి చిన్న లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌సీసీడబ్ల్యుసి రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

### రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

డిసెంబర్ 11 నుంచి కొత్తగూడెంలో జరిగే సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్‌సీసీడబ్ల్యుసి(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర 6వ మహా సభలను జయప్రదం చేయాలని ఎస్‌సీసీడ బ్ల్యుసి రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ బ్రహ్మానందం పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ఎస్సిసిడబ్ల్యు కొత్తగూడెం రీజియన్ కమిటీ సమావేశం రీజియన్ అధ్యక్షులు కామ్రేడ్ కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగింది. ా

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కామ్రేడ్ బ్రహ్మానందం ప్రసంగిస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆనాడు వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించి కార్మికులకు ఒక భరోసాగా నిలబడిన సంఘమని అన్నారు. కాంట్రాక్టర్ల అగడాలకు దోపిడీకి వ్యతిరేకంగా యూనియన్ కార్మికుల పక్షాన నిలబడి ఉన్నదని అన్నారు. కార్మికుల కోసం కలకత్తా, ఢిల్లీ ,మొన్న హైదరాబాద్లో జరిగిన జేబీసీసీఐ వేతనాల కమిటీ సమావేశాల దగ్గర అనేక ఆందోళన నిర్వహించి కార్మికులకి ఒకటవ కేటగిరి వేతనాలపై కొట్లాడిందని అన్నారు.




ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా 35 వేల మంది కార్మికులు సింగరేణి పరిధిలో పనిచేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేక వేతనాలు పెరగక, శ్రమ దోపిడి పెరిగి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మహాసభలో వస్తున్న పరిణామాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు పోతుందని అన్నారు. కార్మికుల హక్కుల కై కొట్లాడి పోట్లాడి నిలబడిన సంఘం. ఒక సింగరేణిలో ఎస్‌సీసీడబ్ల్యుసికే ఆ ఘనత ఉన్నదని అలాంటి ఎస్సిసిడబ్ల్యుసి మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోక్కు సారంగ పాణి, ఎస్‌సీసీడబ్ల్యుసి రీజయన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మోత్కూరి మల్లి కార్జునరావు, ఉపాధ్యక్షులు రాయల కోటి లింగం, సంజీవరావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## గూడెల్లి యాకయ్యను సత్కరించిన ఏరియా జీఎం

**శామ్, నవంబర్24(కెరటం ప్రతినిధి)**

విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ అంటే చారిటీ ఆఫ్ సింబల్‌గా నిలిచిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అన్నారు. గురువారం జిఎం కార్యాలయంలోని ఆయన ఛాంబర్ విశ్వమాత మదర్ తెరిసా సేవాధ్యక్షులు గూడెల్లి యాకయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మదర్ తెరిసా సేవా సంస్థ ద్వారా అనేక సమాజ సేవా కార్యక్రమాలు గత 18 సంవత్సరాలుగా చేస్తున్నందున ఆ సంస్థను గుర్తించి ఆ సంస్థ తరపున అధ్యక్షులైన గూడెల్లి యాకయ్యకి ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ వారు సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్నందుకు రుద్రంపూర్‌కే గర్వకారణంగా ఉందని తెలిపారు. ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తూ ఈ సమస్తకు మంచి పేరు తేవాలని ఆ సమస్త సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ , సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సాగర్, సేవా సంస్థ సభ్యులు బొట్ల ప్రభాకర్, బోట్ల చిన్ని ద్రాక్ష శ్రీనివాసు బొజ్జం సంపత్ ప్రసాద్ కృపాల్ తదితరులున్నారు.